# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

వార్త

మంగళవారం 18 జూన్ 2024


## చిన్నారుల డ్యాన్స్ అదుర్స్



**కడప కార్పొరేషన్, జూన్ 17, ప్రభాతవార్త:**
బక్రీద్ సందర్భంగా కడప శిల్పారామంలోని శిల్పకళా వేదికపై మిస్సా మూవీ పద్మాకర్ ఆధ్వర్యంలో కడపకు చెందిన అఖిల్ డ్యాన్స్ అకాడమీ చిన్నారులు పల్లె జానపద, సినీ నృత్యాలతో కడప వాసులను అలరించారు. ఈ సందర్భంగా శిల్పారామం పరిపాలనాధికారి మునిరాజు మాట్లాడుతూ ఈనెల 21న యోగా డే సందర్భంగా శిల్పారామంలో యోగాసనాలు ఉంటాయని వెల్లడించారు.

టీచర్ దొరస్వామి హత్యకేసులో

## కుమార్తె హరిత అరెస్టు



**మదనపల్లెక్రైం, జూన్ 17 ప్రభాతవార్త :**
ప్రియుని మోజులో పడి కన్న తండ్రిని దారుణంగా హత్య చేసిన కుమార్తెను సోమవారం పోలీసులు అరెస్టు చేశారు. నిందితురాలి అరెస్టుకు సంబంధించి డిఎస్‌పి ప్రసాద్‌రెడ్డి తెలిపిన వివరాల మేరకు. ఈనెల 17న బుధవారం జిల్లాలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు దొరస్వామిని తన కూతురే హత్య చేసిందన్న వార్త కలకలం రేపింది. పట్టణంలోని ఎగువ కురవంకలోని ఆంజినేయస్వామి వద్ద కాపురం ఉన్న దొరస్వామి జిఆర్‌టి స్కూల్‌లో ఉపాధ్యాయునిగా పనిచేసేవాడు. పదోన్నతిపై రెడ్డీస్‌కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎంగా వెళ్ళారు. దొరస్వామి భార్య ఏడాదన్నర క్రితం అనారోగ్యంతో చనిపోయింది. అప్పటినుంచి తన కుమార్తె హరిత(24)ను కంటికి రెప్పలా కాపాడుకుంటూ వచ్చాడు. బీఈడి చేసి కుమార్తె వివాహరం చేసుకోకుండా ప్రేమ మోజులోపడడం గమనించిన తండ్రి కుమార్తెకు వివాహం చేయాలని నిర్ణయించుకొన్నారు. నెలరోజుల క్రితం ఓ పెళ్ళి సంబంధం కూడా చూశాడు. తనపేరున ఉన్న ఇంటిని కూడా కుమార్తె పేరున పెట్టి, రిటైర్డుమెంటుతో వచ్చే డబ్బులతో వివాహం చేయాలని నిశ్చయించుకొన్నాడు. అయితే తన కుమార్తె అప్పటికే ఓ ప్రియుని మోజులో పడింది. వారికి కావాల్సిన నగలు, నగదు ఇచ్చేసింది. తండ్రి కుదర్చుకొని వచ్చిన వివాహం వద్దని నిర్ణయించుకొని తండ్రి అడ్డు తొలగించుకోవాలని అర్ధరాత్రి సమయంలో కర్రతో కొట్టి హత్య చేసింది. హత్య అనంతరం జిల్లా ఎస్‌పి ఆదేశాల మేరకు వన్‌టౌన్, టూటౌన్, తాలూకా, రూరల్ సర్కిల్ సిఐలు వల్లిబాష, శేఖర్, యువరాజు, సద్గురుడుల బృందం రంగంలోకి దిగి ఆదారాలు సేకరించి నిందితురాలైన హరితను పిఅండ్‌టి కాలనీలో అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

# త్యాగం, దాన గుణాలకు ప్రతీక బక్రీద్ పండగ

- బక్రీద్ ప్రార్థనల్లో పాల్గొన్న రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డి

**రాయచోటి, జూన్ 17, ప్రభాతవార్త:**
సమాజ హితం కోసం మహమ్మద్ ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే బక్రీద్ పండగ దానం, సాయం, త్యాగం వంటి సుగుణాలను ప్రతిబింబింపజేస్తుందని ఈ పండగ సమస్త మానవాళికి ఆదర్శనీయమని రాష్ట్ర రవాణా యువజన మరియు క్రీడా శాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం బక్రీద్ పండగ సందర్భంగా రాయచోటి పట్టణంలోని ఈద్గాలో ముస్లిం సోదరులు నిర్వహించిన సామూహిక ప్రార్థనలలో రాష్ట్ర రవాణా, యువజన మరియు క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్యాగానికి ప్రతీకగా బక్రీద్ పండగను ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలు జరుపుకుంటారన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పాలనలో ప్రజలు సుభిక్షంగా ఉండాలని సంక్షేమ పాలనలో సీఎంకు అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి మనిషి తనకు ఉన్నంతలో తోటి మనిషికి సాయం అందించే స్వభావాన్ని అలవరుచుకోవాలని మంత్రివర్యులు ప్రజలకు సందేశమిచ్చారు.



బక్రీద్ ప్రార్థన అనంతరం మంత్రివర్యులు రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయచోటి పట్టణంలోని ముస్లిం మత పెద్దలు, ముస్లింలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## రాష్ట్రమంత్రిని కలిసిన ఏపీ ఎన్జీవో నేతలు



**కడప కార్పొరేషన్, జూన్ 17, ప్రభాతవార్త:**
ఉద్యోగస్థులకు అండగా ఉంటానని మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి అన్నారు. సోమవారం రాయచోటిలో రాష్ట్ర రవాణా మరియు యువజన, క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని ఏపీఎన్జీవో ఉమ్మడి కడప జిల్లా అధ్యక్షులు బి.శ్రీనివాసులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు వై.ప్రసాద్ యాదవ్, జిల్లా కార్యదర్శి డి.రవికుమార్, రాయచోటి తాలకా అధ్యక్షులు ఎం.వేణుగోపాల్‌రెడ్డి, కార్యదర్శి డి.వెంకటేశ్వర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కడప జిల్లా కోశాధికారి పి.నిత్యపూజయ్య, ఉపాధ్యక్షులు టి.శ్రీనివాసులు, నరసింహారెడ్డి, ఎన్.రాజశేఖర్, రాయచోటి ఎన్జీవో నాయకులు బి.దేవేంద్ర, మహదేవ, గణేష్ యాదవ్, అలీబాషా, కడప సిటీ అధ్యక్షులు కె.చిన్నయ్య, కార్యదర్శి శైలేశ్వర్‌రెడ్డి, నాగార్జునరావు, పద్మనాభరావు, లక్కిరెడ్డిపల్లి అధ్యక్షులు కె.బలరామరాజు, ఉపాధ్యక్షులు సి.విశ్వనాథం పాల్గొన్నారు.

# కారును ఢీకొన్న ఆర్టీసీ అద్దె బస్సు

- ఇద్దరు దుర్మరణం.. భార్యభర్తలకు తీవ్ర గాయాలు

**కడప క్రైం, జూన్ 17, ప్రభాతవార్త:**
ఇంటి నుంచి ఉదయాన్నే కారులో బయలుదేరారు. పోరుమామిల్ల సమీపంలోని మద్దిమాను గుర్రప్ప స్వామి వద్ద మొక్కు తీర్చుకున్నారు. తిరిగి కడపకు బయలుదేరారు. కడప నగర శివార్లలోకి తాము వెళ్లిన కారులోనే వచ్చారు. సరిగ్గా పది నిమిషాల్లో గమ్యస్తానానికి చేరుకుంటారు. ఇంతలోనే ఎదురుగా మృత్యుశకటం రూపంలో ఆర్టీసీ అద్దె బస్సు వచ్చి ఢీకొంది. దీంతో కారు నుజ్జు నుజ్జు అయ్యి కారులో ప్రయాణిస్తున్న నలుగురిలో ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. భార్యాభర్తలైన మరో ఇద్దరు తీవ్ర గాయాలపాలయ్యారు. ఈ సంఘటనపై పోలీసుల, మృతుల బంధువుల వివరాల మేరకు.. నగరంలోని భాగ్యనగర్ కాలనీలో నివాసం ఉంటూ మేస్త్రీ పనిచేస్తున్న దూదిశెట్టి రామయ్య(55) ఇటీవల ఎటియోస్ కారును తీసుకున్నాడు. కడప నగరంలోని ఉక్కాయపల్లెకు చెందిన దాదిబోయిన రాజమోహన్(55) రామయ్యకు స్నేహితుడు. ఈ క్రమంలో







రాజమోహన్ తన కుటుంబ సభ్యులతో కలిసి రామయ్య కారులో వెళ్లి పోరుమామిళ్ల సమీపంలోని మద్దిమాను వద్ద ఉన్న గుర్రప్ప స్వామి ఆలయంలో మొక్కులు చెల్లించుకున్నారు. ఈ క్రమంలో రాజమోహన్, అతని భార్య లక్ష్మీదేవి(47), వీరి కుమారుడు దాదిబోయిన సాయి గురు రోహిత్(25)తో కలిసి రామయ్య తన కారులోనే సోమవారం ఉదయం కడప నుంచి పోరుమామిళ్ల బయలుదేరి వెళ్లారు. మొక్కుబడిని చెల్లించుకొని తిగిరి బద్వేలుకు వచ్చారు. మార్గమధ్యలో బద్వేలులో ఉన్న లక్ష్మీదేవి బంధువుల ఇంటికి వెళ్లారు. తిరిగి కడపకు బయలుదేరారు. కడప నగర శివార్లలోని గురుకుల పాఠశాల సమీపంలోకి వచ్చే సరికి తిరుపతికి వెళ్లే ఆర్టీసీ అద్దె బస్సు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో రామయ్య, సాయి గురురోహిత్‌లు అక్కడికక్కడే మృతి చెందారు. భార్యాభర్తలైన రాజమోహన్, లక్ష్మీదేవీలకు తీవ్ర గాయాలయ్యాయి. వీరిని రిమ్స్‌కు తరలించారు. మెరుగైన చికిత్స కోసం ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలాన్ని కడప రిమ్స్ పీఎస్ పోలీసులు పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.


## వాలంటీర్లను ప్రభుత్వం ఆదుకోవాలి

4లో


ఆర్‌సీఎం ఎయిడెడ్ పోస్టుల అక్రమాలపై

# న్యాయ విచారణ చేపట్టాలి

- గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓబులేసు



**కడప వైద్యవిభాగం, జూన్ 17, ప్రభాతవార్త:**
ఆర్‌సీఎం ఎయిడెడ్ పాఠశాలలో గత 25 సంవత్సరాలుగా తక్కువ జీతాలతో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పోస్టింగ్స్ ఇవ్వకుండా బిషప్ గాలి బాలిరెడ్డి అన్యాయం చేస్తున్నారని బాధిత ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని గ్రేటర్ రాయలసీమ విద్యార్థి యువజన సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి.ఎం.ఓబులేసు, మాల మహానాడు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాళ్లపాక వినోద్‌కుమార్ డిమాండ్ చేశారు. కడప మరియాపురం చర్చి దగ్గర నుంచి బిషప్ హౌస్ వరకు ర్యాలీ నిర్వహించి బిషప్ హౌస్ వద్ద ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఎయిడెడ్ పాఠశాలలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ వచ్చిందని ఉపాధ్యాయ పోస్టుల భర్తీలో కడప డయాసిస్ ఆర్సీఎంలో దాదాపు గత 20 సంవత్సరాల తరువాత ఎయిడెడ్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం అనుమతి వస్తుందని ఆర్సీఎం డయాసిస్ లోని పాఠశాలలకు దాదాపు మొత్తం 29 ఉద్యోగాలకు అనుమతి వచ్చిందన్నారు. అందులో ఎస్జీటీ 15, బీఈడీ 14 మొత్తం 29 ఉద్యోగాలకు అనుమతి వచ్చిందన్నారు. ఆర్సీఎం సంస్థలలో పనిచేయని రోస్టర్ పాయింట్లలో లేని కొత్త వ్యక్తుల నుంచి ఒక్కొక్క పోస్టుకు రూ.30 నుంచి రూ.45లక్షలు వరకు మాకు రావాల్సిన ఉద్యోగాలను ఇప్పటికే 12 ఉద్యోగాలను అమ్ముకున్నట్లు మరికొన్ని ఉద్యోగాలను కమిటీలో ఉన్న ఫాదర్లు కుటుంబీకులకు, బంధువులకు బిషప్ గాలి బాలిరెడ్డి రెకమెండేషన్‌కు, 2వ బిషప్ డ్రైవర్ జార్జి రెకమెండేషన్ మరికొన్ని ఉద్యోగాలను ఇప్పటికే ఇవ్వడం జరుగుతున్న ఈ నేపథ్యంలో బాధిత ఉపాధ్యాకులకు చాలా ఆందోళనలకు, మానసిక క్షోభకు గురి చేస్తుంది. ఉపాధ్యాయులకు జరగరానిది ఏది జరిగినా బిషప్ గారే బాధ్యత వహించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాధిత ఉపాధ్యాయులు కవిత, ప్రమీలారాణి, వెంకట సుబ్బయ్య, శేఖర్, ప్రమీల, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.




# విత్తనకాయల తీసుకొన్నాం...ఒబ్బిడి చేసుకొంటున్నాం...

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**
అబ్బా..విత్తనకాయలు వచ్చాయండి...వాటిని అధికారులు పంచారు...మీమూ తీసుకొన్నాం..వాటిని వలుచుకొనే(ఒబ్బిడి) పనిలో ఉంటున్నాం...అంటూ పలువురు రైతులు వారి ఇండ్ల వద్దనే ఉంటున్నారు. ఖరీఫ్ సీజన్‌లో వేరుశెనగ విత్తనాలు వేసుకునే రైతులు బిజీగా కనపడుతున్నారు. గత ఏడాది విత్తనకాయలను కొందరు రైతులు ఇండ్లల్లో బద్రపరుచుకొన్న విత్తనకాయలను, సబ్సిడీపై తీసుకొన్న కాయలను ఒబ్బిడి చేసుకునే పనిలో నిమగ్నమై ఉన్నారు. ఇటీవల ముందస్తు వర్షాలు అరకొరకగా కురవడంతో భూములను దుక్కులు చేసుకొన్నారు. రైతాంగం మృగశిరకార్తెలో విత్తనాలు వేసుకునేందుకు సిద్దం అవుతున్నారు. ఈ క్రమంలో గతం వారం రోజులుగా గ్రామీణ ప్రాంతాల్లో మహిళలు కాయలను ఒబ్బిడి చేసుకొంటూ బిజీగా కనపడుతున్నారు. వారిని పలకరిస్తే మాకు ఈ ఏడాది ముందస్తు వర్షాలతో పంటలు బాగా పండే అవకాశం కనపడుతోందంటూ రైతుల్లో నవ్వు ముఖాలు వెల్లివిరుస్తున్నాయి. మండలంలో 70శాతం మంది రైతులు ప్రభుత్వం పంపిణీ చేసే సబ్సిడీ విత్తనాలపై ఆదారపడ్డారు. ఈ విత్తనాలను గత 10రోజులుగా ప్రభుత్వం పంపిణీ చేస్తోంది. కాయలు తీసుకొన్న రైతన్న ఒబ్బిడి చేసుకోవడంలో బిజీగా ఉన్నారు. జూన్ మాసం నుంచి అక్టోబర్ వరకు ఈపంటను సాగుచేస్తారు. ఇక్కడ రైతులకు ప్రధానంగా వేరుశెనగ, టమోటా, వరి, రాగి, సజ్జ, అనప, అలసంద,ఉలవ పంటను సాగు చేస్తారు. పిల్లల చదువులు, కుటుంబ పోషణ, పండగలకు అవసరమయ్యే డబ్బులు కోసం గ్రామాల్లో రైతులు వ్యవసాయం మీదే ఆధారపడుతారు. దీని వల్ల వేరుశెనగ పంటపై అధికమంది ఆధారపడి వరి సాగుచేయడం ఇక్కడ ప్రత్యేకథగా చెప్పుకోవచ్చు.



## పీఠాధిపతి ఆరీఫుల్లా హుసేని, టీడీపీ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డిని సన్మానించిన అమీర్‌బాబు

**కడప వైద్యవిభాగం, జూన్ 17, ప్రభాతవార్త:**
కడప నగరంలోని బిల్టప్ వద్ద ఉన్న ఈద్గా బక్రీద్ వేడుకలలో పాల్గొన్న కడప అమీన్‌పీర్ పెద్ద దర్గా పీఠాధిపతి ఆరీఫుల్లా హుసేని, తెదేపా జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరెడ్డిని తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.ఎస్.అమీర్‌బాబు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. అనంతరం అమీర్‌బాబు మాట్లాడుతూ బక్రీద్ పండగను ప్రజలందరూ సుఖ సంతోషాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సీఎం చంద్రబాబునాయుడు అఖండ మెజార్టీతో గెలిపించిన రాష్ట్రంలోని ముస్లిం మైనార్టీ సోదరులందరికీ అన్ని వర్గాలకు చెందిన రాష్ట్ర ప్రజలందరికి ఆ అల్లా ఆశీస్సులు అన్ని వేళలా ఉండాలని చెప్పి ప్రత్యేకమైన ప్రార్థనలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో వి.ఎస్.అమీర్‌బాబు తనయుడు డా.వి.ఎస్.ఆదిల్, రాష్ట్ర మైనార్టీ ప్రధాన కార్యదర్శి నాసర్ అలీ తదితరులు పాల్గొన్నారు.





ఇచ్చిన హామీలు అమలు చేయండి

# ప్రజల మన్ననలు పొందండి

- స్వామి ముకుందానంద..



**కడప వైద్యవిభాగం, జూన్ 17, ప్రభాతవార్త:**
కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకిచ్చిన హామీలనఉ అమలు చేయకపోతే చరిత్ర హీనులవుతారని అలాంటి వారిని దేవుడు కూడా క్షమించడని చెన్నూరు మండలం ఉప్పరపల్లెలో వెలసిన దత్రాత్రేయ పీఠాధిపతి స్వామి ముకుందానంద అన్నారు. సోమవారం స్థానిక వైఎస్ఆర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలు ఎంతో ఆశతో ఓట్లు వేసి గెలిపించారని వారి ఆశలను తీర్చాలని కోరారు. ఎందుకంటే భగవద్గీత, భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేసి తాము ఎలాంటి రాగద్వేషాలకు పోకుండా ఓర్పుతో అందరినీ సమాన దృష్టితో చూస్తామని చెప్పారని అధికారంలోకి వచ్చాక వాటికి వ్యతిరేకంగా కక్ష సాధింపు చర్యలకు పాల్పడి వ్యవహరిస్తే దేవుడు శిక్షిస్తాడని చెప్పారు. లోక కల్యాణం కోసం తాను భగవద్గీతను బోధిస్తానని చెప్పారు. ప్రతి రాజకీయ నాయకుడు అహింస, పరమోధర్మః అన్న సత్యాన్ని తెలుసుకోవాలని హితవు పలికారు.

# నిజాయితీగా వ్యవహరించే విద్యాశాఖ అధికారి ఆర్జేడి రాఘవరెడ్డిపై అభాండాలు వేయడం తగదు

ప్రొద్దుటూరు, జూన్ 17, ప్రభాతవార్త:

స్థానిక పట్టణంలోని ఆంధ్రకేసరి రోడ్డులోని ప్రజాసంఘాల ఆఫీస్ నందు విద్యార్థి యువజన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రగతిశీల విద్యార్థి యువ జన సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ ఓబులేసు, రాయలసీమ విద్యార్థి ఆర్గనైజేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జగన్,ఆల్ ఇండియా స్టూడెంట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కొడవటిగంటి నాగరాజు, ఏపీ ఎంఆర్పీఎస్ ని యోజకవర్గ అధ్యక్షుడు గద్దం నరసింహులు మాట్లాడుతూ పులివెందులకు సంబంధించిన నిరుద్యోగ ఎమ్మెల్సీ అయిన భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి గత కొంతకాలం నుండి కడప జిల్లా ప్రాంతీయ సంయుక్త విద్యాశాఖ అధికారి అయిన ఆర్జేడి రాఘవరెడ్డిపై నిందారోపణలు చేయడం జరిగిందని, ఈ సందర్భంగా విద్యార్థి యువజన ప్రజాసంఘాల నాయకులమైన మేము ఎమ్మెల్సీకి తెలియజేస్తు ముక్కు సూటిగా వి ద్యావ్యవస్థను ఒక పద్ధతిగా గాడిన పెట్టాలని తన ఉద్యోగ ధర్మాన్ని నిర్వర్తిస్తున్న ఆర్జేడి పైన అవినీతి ఆరోపణలు చేయడం చాలా బాధాకరమైన విశయమని కడప జిల్లాలో కానీ, అన్నమయ్య జిల్లాలో గాని డీఈఓగా పనిచేసేటప్పుడు ఎంపీ పేరుమీద తప్పుడు లెటర్ ప్యాడ్ తెచ్చుకొని ఉద్యోగం కావాలని ప్రయ త్నం చేసిన కొంతమంది వ్యక్తులను నిజాయితీగా జైలుకు పంపించిన వ్యక్తి ఆర్జేడి అని అలాగే వైసీపీ ప్రభుత్వంలో ఖాజీపేట మండలంలోని బీరం శ్రీధర్‌రెడ్డి విద్యాసంస్థలలో పులివెందులకు చెందిన విద్యార్థి చనిపోతే ఎలాంటి పార్టీల అభిమానం చూపకుండా ఈ విద్యాసంస్థను సీజ్ చేయాలని చెప్పేసి ఆర్డర్ ఇచ్చిన వ్యక్తి ఆర్జేడి అని ఇలా ఆయన వృతి ధర్మంలో ఖచ్చితం పాటించే వ్యక్తిగా పేరు మోసిన వ్యక్తి అని ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులకు గాడిలో పెట్టాలని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అం దించాలని ఉత్తీర్ణతలో ముందుండాలని జిల్లాను మొదటి స్థానంలో నిలపాలని పరితపించే వ్యక్తి ఆర్జేడి



అని, రాయలసీమ జిల్లాలలో ఎక్కడ విద్యార్థుల పైన ఎటువంటి దాడులు జరిగిన అక్రమాలు జరిగిన వాటిపై ఉక్కుపాదం మోపే వ్యక్తిపై గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి నిరాధారమైన ఆరోపణ చేస్తూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి అయిన నారా లోకేష్‌కి ఫిర్యాదు చేయడం చాలా శోచనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన నాయకులు పుల్లయ్య, శేఖర్ పాల్గొన్నారు.

## ఘనంగా బక్రీద్ పండుగ వేడుకలు



చిన్నమండెం, జూన్ 17, ప్రభాత వార్త :

మండల వ్యాప్తంగా బక్రీద్ పండుగ వేడుకలు ముస్లీం సోదరులు భక్తిశ్రద్ధలతో అత్యంత ఘనంగా ని ర్వహించారు. సోమవారం పండుగ సందర్భంగా చిన్నమండెం బోనమల, మల్లూరు, చాకిబండ తదితర గ్రామాలలో ప్రధాన ఈద్గాలు, మసీదుల్లో ముస్లీం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆ లింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అల్లాపై ఉన్న విశ్వాసాన్ని చాటుతూ త్యాగాలకు మారు పేరుగా తాము బక్రీద్ పర్వదినాన్ని జరుపుకుంటామని ముస్లీం సోదరులు తెలిపారు. ప్రతి ఒక్కరు తమ శక్తిమేరకు దాన ధర్మాలు చేశారు. మాంసహారం వండుకొని బంధుమిత్రులతో కలిసి విందు భోజనాలు చేశారు.

## వైభవంగా బక్రీద్ వేడుకలు

దువ్వూరు, జూన్ 17, ప్రభాతవార్త:

మండల పరిధిలోని వివిధ గ్రామాలలో ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను వైభవంగా నిర్వహిం చుకున్నారు. పండుగ సంధర్భంగా మండలంలోని దువ్వూరు, గుడిపాడు, చింతకుంట, చల్లబసాయిపల్లె, యర్రబల్లి, కానగూడూరు ఈద్గాల వద్ద ముస్లిం సోదరులు పెద్దఎత్తున హాజరై ప్రార్థనలు నిర్వహించారు. ఈ సంధర్భంగా మత గురువులు బక్రీద్ పండుగ విశష్టత గురించి వివరించారు. అలాగే బక్రీద్ పండుగ సంధర్భంగా ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈద్గాల వద్ద ఎస్ఐ శ్రీనివాసులు బం దోబస్తు ఏర్పాటుచేశారు.

## శివోహం ఆధ్వర్యంలో కొనసాగుతున్న అన్నదానం



ప్రొద్దుటూరు అర్బన్, జూన్ 17, ప్రభాతవార్త:

శివోహం అన్న ప్రసాద సేవా సంఘం ఆధ్వర్యంలో ప్రతి సోమవారం స్థానిక అగస్త్యేశ్వరాలయంలో నిర్వహిస్తున్న అన్న ప్రసాద సేవ కొనసాగుతుంది. ఈ సంధర్భంగా సోమవారం హైదరాబాద్ నగరానికి చెందిన డాక్టర్ ఓబుళరెడ్డి, అనిల్‌కుమార్ రెడ్డి, హరిత దంపతులు, ప్రణవ్, వినూత్నల సహకారంతో అన్న ప్రసాద సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సుమారు 400కు పైగా భక్తులు, నిరుపేదలకు ఈ సంధర్భంగా అన్న ప్రసాదాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో శివోహం అన్న ప్రసాద సేవా సంఘం అధ్యక్షుడు శెట్టిపల్లె రాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యక్షులు సూర్యనారాయణ రెడ్డి, ఎంవి నారాయణ, ప్రధాన కార్యదర్శి విజయ్‌కుమార్, లింగారెడ్డి, ఈశ్వర్ రెడ్డి, సేవాసంఘం సభ్యులు పాల్గొన్నారు.

## ధర్మవరం వెళ్తున్న మంత్రికి ఘన స్వాగతం

ముద్దనూరు, జూన్ 17, ప్రభాతవార్త:

స్థానిక ముద్దనూరు నాలుగు రోడ్ల కూడలి నందు బిజెపి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యా దవ్ ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తొలిసారిగా ధర్మవరం వెళుతుండగా ముద్దనూరు నాలుగు రోడ్ల కూ డలి నందు సోమవారం నాడు గిరిబోయిన సుధాకర్ యాదవ్ ఘనస్వాగతం పలికారు. సుధాకర్‌తో మా ట్లాడుతూ ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు అడిగి తెలుసుకు న్నారు. అనంతరం సిబ్బందితో కలిసి ధర్మవ రంకు బయలుదేరి వెళ్లారు.



## ప్రొద్దుటూరు పట్టణ ఏబీవీపీ నూతన కార్యవర్గ కమిటి ఎన్నిక




ప్రొద్దుటూరు, జూన్ 17, ప్రభాతవార్త:

అఖిల భారత విద్యార్థి పరిషత్ ప్రొద్దుటూరు పట్టణ నూతన కార్యవర్గ కమిటీ కన్వీనర్‌గా శరణ్, కా ర్యదర్శిగా శివనారాయణ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నట్లు ప్రొద్దుటూరు బీజేపి కో కన్వీనర్ పర్లపాడు గౌరీ శంకర్ తెలిపారు. సోమవారం స్థానిక గీతా ఆశ్రమంలో అఖిల బారతీయ విద్యార్థి పరిషత్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా వెంకటేశ్వర కళాశాల కోఆర్డినేటర్ పర్లపాడు గౌరిశంకర్, ఏవో పృద్వి నారాయణ, ఎబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కోడూరు మల్లికార్జున హాజరై ఎ న్నుకున్న నూతన కమిటీకి బాధ్యతలను ప్రకటించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతూ ఏబీవీపీ భారతదేశంలో 75సంవత్సరాల నుండి విద్యార్థుల సమస్యల కోసం పని చేస్తున్న సంస్థ అన్నారు. ఈ సంస్థ క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచింది అన్నారు. వివేకానందుని స్ఫూర్తితో సమాజంలో పనిచేసే ఏకైక సంస్థ అన్నారు. జూనియర్ కళాశాలలో పాఠ్యపుస్తకాలను ప్రభుత్వమే ఉచితంగా పంపిణీ చేయాల న్నారు. ఉచిత మధ్యాహ్న భోజన పధకాన్ని కొత్త ప్రభుత్వం వెంటనే అమలు చేయాలన్నారు. ఫీజుల ని యంత్రణ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలన్నారు. నూతన కమిటీలో భాగ్ కన్వీనర్ శరణ్, నగర కా ర్యదర్శిగా శివనారారాయణ, నగరసహాయ కార్యదర్శులుగా శివాజి, అభినయ్, ఎస్ఎఫ్‌డి కన్వీనర్‌గా సం తోష్, సుదర్శన్, యస్ఎఫ్‌యస్ కన్వీనర్‌గా వెంకటేష్, సోషల్ మీడియా కన్వీనర్‌గా సోహైల్, హాస్టల్ కన్వీనర్‌గా శ్రవన్ ఎన్నుకున్నట్లు వారు తెలిపారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రాజు, తదితరులు నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సర్పంచ్‌చే అప్పర్ ప్రైమరీ స్కూల్ ప్రారంభం

మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :

రూరల్ మండలంలోని కురవంకలో సోమ వారం సర్పంచ్ పసుపులేటి చలపతి నూత నంగా నిర్మించిన గురుకుల్ అప్పర్ ప్రైమరీ స్కూల్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆ యన మాట్లాడతూ కరువంక చుట్టు పక్కల ప్రజలకు అందుబాటులో ఉండేలా,పిల్లలకు మంచి విద్యను అందించడానికి ఆహ్లాదకర వాతావరణంలో అప్పర్ ప్రైమరీ స్కూల్ ఏర్పా టు చేయడం అభినందనీయమన్నారు. తల్లి దండ్రుల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా పిల్లల ను స్కూల్ చేర్పించి క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలని యజమానాన్ని సూ చించారు. భవిష్యత్తులో పాఠశాలకు పేరు ప్ర ఖ్యాతలు రావాలన్నారు. పిల్లలు స్కూల్‌లో ఆడుకోవడానికి క్రీడా ప్రాంగణం, విశాలమైన తరగతి గదులు ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. తొలుత పూజా కార్యక్రమాలు నిర్వహించి పాఠశాలను ఆయన ప్రారంభించారు. పాఠశాల కరస్పాండెంట్ పణిరాజు, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



## అరుణాచల క్షేత్రానికి బద్వేలునుంచి ప్రత్యేక బస్సులు

బద్వేలు అర్బన్, జూన్ 17 ( ప్రభాతవార్త):

ఈ నెల 21వ తేది పౌర్ణమిని పురస్కరించుకుని బద్వేలు ఆర్టీసీ డిపో నుంచి అరుణాచల క్షేత్రానికి ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు ఆర్టీసీ డిఎం శ్రీనివాసులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకోసం ఆల్ట్రా డీలక్స్ బస్సుద్వారా పెంచలకోన, శ్రీ కాళహస్తి, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం చేరు తుందని, శుక్రవారం ఉదయం 7 గంటలకు బద్వేలునుంచి బస్సుబయలు దేరుతుందన్నారు. ఇందుకు రూ.1530లు (రిజర్వేషన్‌తో కలిపి) చార్జీలు అవుతాయని, అలాగే సూపర్ లగ్జరీ బస్సు ద్వారా కాణి పాకం, గోల్డెన్ టెంపుల్, అరుణాచలం చేరుకుని తిరిగి శనివారం రాత్రి బద్వేలుకు చేరుకుంటుందన్నారు. ఇందుకు చార్జీలు రూ.1430లు (రిజర్వేషన్‌తో కలిపి) అవుతాయన్నారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గ భక్తులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివరాలకు 9959225779,738267104, 7337492816 నంబర్లను సంప్రదించాలన్నారు.

## ఘనంగా బక్రీద్ వేడుకలు



చాపాడు, జూన్ 17, ప్రభాతవార్త:

చాపాడు మండలంలోని గ్రామాలలో బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సంధర్భంగా ఈద్గాలలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సంధర్భంగా మత గురువులు బక్రీద్ పండుగ యొక్క ప్రాముఖ్యత గురించి వివరిస్తూ బక్రీద్ పండుగ త్యాగానికి ప్రతీక అని, ఈదుల్ ఆదా అని కూడ అంటారని తెలిపారు. ముస్లింల రెండు ముఖ్యమైన పండుగలలో ఒకటి బక్రీద్ అని అన్నారు. అనంతరం ముస్లిం సోదరులు ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## మస్జీదే బుఖారియా, మురాదియా షాహీ ఈద్గాలలో ఘనంగా జరిగిన ఈద్-ఉల్-జుహ ప్రార్థనలు

కడప వైద్యవిభాగం, జూన్ 17, ప్రభాతవార్త:

కడప నగరంలోని రవీంద్రనగర్‌లో ఉన్న మస్జీదే బుఖారియాలో ఉదయం 6.15 గంటలకు ఘనంగా ఈద్-ఉల్-జుహ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఖాజీ, మస్జిద్ ఇమాం ఓ ఖతిబ్ సయ్యద్ సిరాజుద్దీన్ బుఖారి, మురాదియా షాహీ ఈద్గా వారసుడు ముతవల్లి సయ్యద్ షా మొహమ్మద్ జమాల్లూ బాషా సాహెబ్ పండగ విశిష్టత గురించి ఆధ్యాత్మిక సందేశాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.



## 'యుఫోరియా' స్పెషల్ వీడియో రిలీజ్

కాలభైరవ.. భారతదేశానికి ఆస్కార్ సాధించి పెట్టిన 'నాటు నాటు..' పాటను పాడి ఆస్కార్ వేదికను ఓ ఊపు ఊపారు. ఆయన ఓ వైపు సింగర్‌గా, మరోవైపు యంగ్ మ్యూజికల్ సెన్సేషన్ ఓ క్రేజీ ప్రాజెక్ట్‌లో భాగమయ్యారు. ఆ క్రేజీ సినిమాయే 'యుఫో రియా". వైవిధ్యమైన సినిమాలు, భారీ చిత్రా లను తెరకెక్కించటంలో సెన్సేషన్ యూత్‌ఫుల్ సోషల్ డ్రామా తెరకెక్కనున్న సంగతి తెలి సిందే. 'యుఫోరియా'కు సంబంధించిన ప్రొడ క్షన్ పనులు శరవేగంగా జరుగుతున్నాయి. త్వరలోనే షూటింగ్ ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ మ్యూజిక్ అవుతున్నారంటూ ఓ స్పెషల్ వీడియో ద్వారా అనౌన్స్ చేసింది. గుణ హ్యాండ్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై నీలిమ గుణ నిర్మాతగా ఈ చిత్రం రూపొందనుంది. ఈ సినిమా నిపుణులకు సంబంధించిన వివరాలను త్వరలోనే తెలియజేస్తామని టీమ్ తెలియజేసింది.



## 'లవ్‌మోక్టైల్2' విడుదల



కన్నడ బ్లాక్ బస్టర్ నిర్మాత, రచయిత, దర్శకుడు హీరో డార్లింగ్‌కృష్ణ నటించిన లవ్ మాక్టైల్2 మూవీ నేడు (శుక్రవారం) విడుదల కాబోతోంది. ఈ సినిమాకు సంగీతం డార్లింగ్‌కృష్ణ గతంలో జాకీ, మధరంగి, రుద్రతాండవ, చార్లీ లవ్ మాక్టైల్ వంటి సినిమాతో బ్లాక్ బస్టర్స్ అందుకున్నాడు.

ఈ సినిమాలో మిలిన నాగరాజ్, అమృతఅయ్యంగర్, రచల్ డెవిడ్, నకుల్‌అభయాన్కర్ ముఖ్యపాత్రలు పోషించారు. డార్లింగ్‌కృష్ణ నిర్మాతగా, దర్శకుడిగా వ్యహరించడమే కాక హీరోగా మెప్పించాడు. కన్నడలో ఈ లవ్ మాక్టైల్, లవ్ మాక్టైల్ 2 బ్లాక్ బస్టర్ హిట్ సినిమాలుగా నిలవగా, ఇప్పుడు ఈ సినిమాని తెలుగులో కంచి కామాక్షి కొల్‌కతా కాళీ క్రియేషన్స్ ముందుకు తీసుకొస్తున్నారు.

ఈ సందర్భంగా నిర్మాత ఎం.వి.ఆర్ కృష్ణ మాట్లాడుతూ, కన్నడలో బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచిన ఈ సినిమాని తెలుగులో అనువదించి ప్రేక్షకుల ముందు హీరోగా మంచి సినిమాల్లో నటించాడని, అతను దర్శకత్వం చేస్తూ నటించిన ఈ సినిమా కన్నడ బ్లాక్‌బస్టర్‌గా నిలవగా నేడు (శుక్రవారం) తెలుగు ప్రేక్షకుల ముందుకు తీసుకోని రాబోతున్నాం డిస్ట్రిబ్యూటర్లు చూసి బాగుందని రిలీజ్ చేయడానికి ఇష్టపడి కొనుక్కున్నారు. తెలుగు ప్రేక్షకులు కూడా ఈ సినిమా చూసి ఆదరించా లని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అని అన్నారు.

నటీనటులు: డార్లింగ్‌కృష్ణ, మిలిననాగరాజ్, అమృతఅయ్యంగర్, రచల్‌డేవిడ్, నకుల్ అభయాన్కర్.

టెక్నికల్ టీమ్:

నిర్మాణం: కంచి కామాక్షి కొల్‌కతా కాళీక్రియేషన్స్ నిర్మాత: ఎంవిఆర్ కృష్ణ,

మ్యూజిక్:నకుల్‌అభయాన్కర్ లిరిసిస్ట్:గురుచరణ్, మ్యూజిక్ లేబుల్: జాంకర్ మ్యూజిక్, డిఓపి,

ఎడిటర్ : శ్రీ క్రేజీ మైండ్స్.

## 'పద్మవ్యూహంలో చక్రధారి' మూవీ ట్రైలర్

వీసీ క్రియేషన్స్ బ్యానర్‌పై కే.ఓ. రామరాజు నిర్మాతగా, సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో రూపొందుతోన్న చిత్రం పద్మవ్యూహంలో చక్రధారి. ప్రవీణ్ రాజ్ కుమార్ హీరోగా తెరకెక్కుతున్న ఈ చిత్రం నుంచి ట్రైలర్ విడు దలైంది. మాస్‌కా దాస్ విశ్వక్‌సేన్ చేతులమీదుగా రిలీజైన ఈట్రైలర్‌కు అద్భు తమైన స్పందన వస్తుంది. ఈ సందర్భంగా విశ్వక్‌సేన్ మాట్లా డుతూ యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైన్ సినిమా ఉండబోతుందని పేర్కొన్నారు. ట్రైలర్ బాగుందని ప్రేక్షకులకు సినిమాపై మంచి అంచనాలు ఏర్పడే విధంగా ఉందని తెలిపారు. సినిమా నిర్మించి విడుదల చేయడం అనేది విజయం సాధించారు అని, సినిమా కూడా మంచి సక్సెస్ అవుతుందని అన్నారు.

చిత్రంలో నటించిన హీరో ప్రవీణ్‌రాజ్‌కుమార్, హీరోయిన్స్ శశికాటిక్కో,అశురెడ్డిలకు ప్రత్యేక విషెష్ చెప్పారు. అలాగే చిత్రంలో నటించిన మిగితా నటీనటులకు, టెక్నీషియ న్స్‌కు శుభాకాంక్షలు తెలియజేస్తూ..జూన్ 21న ప్రేక్షకుల ముం దుకు వస్తున్న 'పద్మవ్యూహం లో చక్ర ధారి' సినిమాను ఆదరించి, విజయవంతం చేయాలని కోరారు. ట్రైలర్‌లో చూపినట్లు ఫస్ట్‌లవ్‌లో పడుతాడని, దాని నుంచి ఎలా బయటపడ్డాడు అనే దాన్ని.. ఎంతో ఆసక్తితో అన్ని హంగులు సమపాలల్లో ఉండేలా తీర్చిదిద్దినట్లు ట్రైలర్ చూస్తే అర్థం అవుతుంది. జూన్ 21న ఘనంగా థియేటర్‌లో విడుదలకు సిద్ధం అయింది. కచ్చి తంగా చిత్రం మంచి విజయం సాధి స్తుందని మేకర్స్ నమ్మకంగా ఉన్నారు.

చిత్రం: పద్మవ్యూహంలో చక్రధారి

నటీనటులు: ప్రవీణ్‌రాజ్‌కుమార్, శశికా టిక్కో, ఆషురెడ్డి, మధునందన్, భూపాల్ రాజ్, ధనరాజ్, రూపలక్ష్మి, మాస్టర్ రోహన్, మురళీధర్ గౌడ్, మహేష్ విట్టా.



చాందిని చౌదరి, వశిష్టసింహా, భరత్‌రాజ్, ఆషురెడ్డి ముఖ్యతారలుగా రూపొం దుతున్న చిత్రం యేవమ్. ప్రకాష్ దంతులూరి దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ప్రకాష్ దంతులూరి మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలి..

**మీ నేపథ్యం ఏమిటి?**

సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌గా నా కెరీర్ ప్రారంభమైంది. ఓ టీమ్‌లో హిందీలో లగాన్, తెలుగులో ఖుషి సినిమాలు నన్ను దర్శకుడిగా మారడానికి ప్రేరణ ఇచ్చాయి. ఆ సమయంలో నేను రాసు కున్న ఓ కథ ప్రియాంకదత్‌కి వినిపించారు. అశ్వనీదత్ కూడా కథ విని నాకు దర్శకత్వం ఇచ్చారు. నా తొలి సినిమా వైజయంతి తరువాత నా బిజినెస్‌ల్లో బిజీగా అవ్వడం వల్ల చాలా గ్యాప్ తీసుకున్నాను. కోవిడ్ గ్యాప్‌లో మళ్లీ సినిమా చేయాలని అనిపించింది. అనుకోకుండా నవదీప్‌ను కలుసుకున్నాను. నవదీప్‌కు కాన్సెప్ట్ నచ్చి ఈ సినిమాకు నిర్మాతగా మారాడు.

**యేవమ్ టైటిల్ జస్టిఫికేషన్ ఏమిటి?**

యేవమ్ అనేది సంస్కృత పదం, ఇదిహాసాలు, పురాణాలు చెప్పినప్పుడు ఇది ఇలా జరిగింది అని చెప్పడాన్ని యేవమ్ అంటారు. ఈ సినిమాలోని పాత్రలు రియల్‌లైఫ్ పాత్రలా ఉంటాయి. నలుగురు విభిన్నమైన వ్యక్తుల కథ ఇది. వంశీ అన్వేషణ లాంటి థ్రిల్లర్‌ను మనకు తెలిసిన పాత్రల్లో చెబితే ఎలా వుంటుంది అనేది యేవమ్.

**ఎవరికీ తెలియని ఈ టైటిల్ పెట్టడం రిస్క్ అనిపించలేదా?** ఈ టైటిల్ అర్థం ఎవరికి తెలియదని తెలుసు. కానీ కథకు ఇదే యాప్ట్ టైటిల్. ఒక్కసారి సినిమా చూసిన తరువాత ఈ టైటిల్ గురించి అర్థం అవుతుంది. టైటిల్ గురించి ఇంత డిస్క షన్ జరగడం మాకు ప్లస్సే అవు తుంది.



# ఒంటిమిట్టలో ఘనంగా బక్రీదు వేడుకలు



**ఒంటిమిట్ట, జూన్ 17, ప్రభాతవార్త**

మండలంలో సోమవారం బక్రీదు వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లింసోదరులు బక్రీదు పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తి శ్రద్ధలతో ఈద్గాలలో సామూహికంగా ప్రత్యేక ప్రార్దనలు జరిపారు. ఒంటిమిట్ట సమీపంలోని ఈద్గా వద్దసోమవారం ఉదయం 8 గంటలకు మత గురువుల ఆద్వర్యంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్దనలుచేసి ఆల్లాకు కృతజ్ఞతలు చెప్పుకున్నారు.ఆలాగే మత గురువు కొన్ని నీతి బోదనలనతో కూడిన సందేశాన్ని ముస్లింలకు బోదించారు.ఆనంతరం ముస్లిం సోదరులు తమ స్నేహితులు బందువులతో కలసి ఒకరినోకరు ఆలింగం చేసుకోని శుబాకాంక్షలు తెలుపుకున్నరు. కాగా ఒంటిమిట్టతో పాటుమంటపంపల్లి, కోనరాజుపల్లి, రాచపల్లి, కొత్తమాదవరం, నరసన్నగారిపల్లి గ్రామాలలో కూడా ముస్లింలు బక్రీదు పండుగను ఆనందోత్సవాలతో జరుపుకున్నారు. ఒంటిమిట్ట ఈద్గాప్రార్దనలో మతగురువుతోపాటు మైనారిటి నాయకుడు షేక్ ఆజంతుల్లా, మస్తాన్, చాన్‌బాషా, ఆమానుల్లా, తాజార్, పీరుల్లా. బాబ్జి, జకీర్, మస్తాన్ తోపాటు ఒంటిమిట్టలోని మైనారిటి నాయకులు, తదితరులు పాల్గోన్నారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ వేడుకలు



**పీలేరు, జూన్ 17 ప్రభాతవార్తః**

బక్రీద్ పండుగ వేడుకలను ముస్లీంలు అత్యంత భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. త్యాగానికి ప్రతీకగా చెప్పుకునే ఈపండుగ సందర్భంగా సోమవారం పీలేరు ముస్లీం సోదరులు సామూహికంగా అల్లాను స్మరిస్తూ పట్టణంలోని జెండామాను దగ్గర నుంచి ఊరేగింపుగా బయలుదేరి స్థానిక మదనపల్లె మార్గంలోని బోదేషావలి దర్గా వద్ద ఉన్న ఈద్గా మైదానానికి చేరుకున్నారు. అనంతరం ఇమామ్ సూచనల సలహాలు మేరకు పట్టణంలోని ముస్లీం సోదరులు సామూహిక నమాజును ఆచరించారు. ఈ సందర్భంగా ఇమామ్ మాట్లాడుతూ ప్రజలందరూ పరమత సహనం కలిగి ఉంటూ మానవాళి మేలుకోరి అల్లాను ప్రార్థించాలని తెలిపారు. బక్రీద్ సందర్భంగా హిందూ, ముస్లీం, క్రైస్తవులు అన్న భేదభావాలు లేకుండా ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. సామూహిక ప్రార్ధనలు అనంతరం ముస్లీంలు వారి శక్తి కొద్దీ పొట్టేళ్లను ఖుర్బానీ చేసి వాటి మాంసాన్ని తమతో పాటు బంధువులు, పేదలకు పంచిపెట్టారు. పండగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు అవకాశం లేకుండా స్థానిక సీఐ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై నరసింహుడు సిబ్బంది గట్టి బందోబస్తు నిర్వహించారు. అలాగే వాహనాల రాకపోకలను కూడా క్రమబద్ధీకరించి ఎవరికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లీం పెద్దలు, ముతవల్లీలు, ముస్లీం జమాత్‌లు ముస్లీం సోదరులు పాల్గొన్నారు.

# ఫిల్మ్‌చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా డాక్టర్ కరుణాకర్

**పీలేరు, జూన్ 17 ప్రభాతవార్తః**



అన్నమయ్య జిల్లా ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్ష్యుడిగా మదనపల్లెకి చెందిన డాక్టర్ కరుణాకర్ ఆరమడయ నియమితులైయ్యారు. ఈమేరకు ఫిల్మ్ చాంబర్ ఆఫ్ కామర్స్ ఏపీ రాష్ట్ర అధ్యక్షులు జేయన్ రాజేంద్ర, కేంద్ర కార్యదర్శి వాసవి సోమవారం నియామక పత్రాన్ని అందించడం జరిగింది. 2024 జూన్ 17 నుంచి 2025 జూన్ 16 వరకు పదవిలో కొనసాగనున్నారు. సినీ హబ్ నిర్మాణానికి ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎంతో కషిచేస్తుందని రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు. అన్నమయ్య జిల్లాలో షూటింగ్‌లకు అనువుగా ఎన్నో అతి సుందంమైన ప్రదేశాలున్నాయని సక్రమ మార్గంలో తన వంతుగా బాధ్యతలు నిర్వర్తిస్తానని చెబుతూ తనను అన్నమయ్య జిల్లా అధ్యక్షుడిగా నియమించిన ఫిల్మ్‌ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కి డాక్టర్ కరుణాకర్ ఆరమడక ధన్యవాదాలు తెలియజేశారు.

# వారపు సంత మినహా అన్ని వేలములు వేయబడును

**పీలేరు, జూన్ 17 ప్రభాతవార్తః**



పట్టణంలోని పంచాయతీ పరిదిలోని గ్రామ పంచాయతీకి చెందిన దినసరి కూరగాయల మార్కెట్, ప్రయివేటు బస్టాండ్, జంతువధశాలలు బహిరంగ వేళం 2024-2025 సంవత్సరానికి సంబంధించి జూన్ 19వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేళం నిర్వహించబడునని పంచాయతీ కార్యదర్శి గఫూర్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేలంలో పాల్గొనదలచిన వారు ధరావత్తు, సాల్వెన్సీ పత్రాలను సమర్పించి వేలం నందు పాల్గొనవలెనన్నారు. వేలంలో పాల్గొన దలచిన వారు గ్రామ పంచాతీకి ఎలాంటి బాకీలు ఉండరాదన్నారు. ధరావత్తు చెల్లించనివారు వేలంలో పాల్గొనుటకు అనర్హులు.2023-24 సంవత్సరమునకు వేలం నోటిఫికేషన్ ప్రకారం పాటించవలసిన సూచనలు మేరకు హెచ్చుపాటగా నిలిచిన గుత్తేదారుడు, హెచ్చు పాట పూర్తి మొత్తం ఏడు రోజుల లోపల చెల్లించ వలెయును. అటు చెల్లించని యడల చెల్లించిన ధరావత్తు మొత్తం గ్రామ పంచాయతీకి దండుగ క్రింద జమచేసుకుని రెండవ పాట దారునికి అదే నిబంధనలతో ఖాయ పరచబడును, లేదా మరలా వేలం వేయబడును, సాల్వెన్సీ దవపత్రం లేనివారు చెల్లించవలసిన డిపాజిట్టుకు రెట్టింపు దరావత్తును చెల్లించి వేలం నందు పాల్గొనవచ్చును. వేలం పంచాయతీ కార్యదర్శి లేక వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును, వేలం రద్దు పరచుటకు గానీ, లేదా వాయిదా వేయుటకు కానీ వేలం వేయు అధికారికి పూర్తి అధికారం కలదని తెలిపారు. డిపాజిట్‌ను పంచాయతీ సెక్రటరీ, గ్రామ పంచాయతీ పీలేరు వారి పేరున డీడీ ద్వారా మాత్రమే స్వీకరించబడును, వేలం పాట మొత్తంపై 2శాతం స్టాంపు డ్యూటీ తప్పనిసరిగా చెల్లించవలెనని పంచాయతీ కార్యదర్శి తెలిపారు.

# భక్తి శ్రద్ధలతో బక్రీదు పండుగను జరుపుకున్న ముస్లింలు

**పులివెందుల, జూన్ 17, ప్రభాతవార్త ః**

పులివెందులలో ముస్లిం సోదరులు బక్రీదు పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. పట్టణంలోని శ్రీరామహాల్ వద్ద, పార్నపల్లె రోడ్డు వద్ద ఉన్న ఈద్గాలలో సోమవారం ఉదయం ముస్లిం సోదరులు ప్రత్యేక్రరార్తనలు నిర్వహించి ఒకరికొకరు ఆలింగనం చేసుకుని బక్రీదు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బకర్ అంటే జంతువు అని, ఈద్ అంటే పండుగని అర్థాలు ఉన్నాయన్నారు. జంతువును ఖర్బానీ(దానం) ఇచ్చే పండుగ కాబట్టి దీనిని ఈదుల్ ఖుర్బానీ కూడా అంటారన్నారు. త్యాగనిరతితో పాటు మనోవాంఛ, స్వార్థం, అసూయ, రాగద్వేషాలను కూడా విడిచిపెట్టి మానవతను వెదజల్లాలన్నదే బక్రీదు పండుగ పరమార్థం అని తెలిపారు.

**– వేంపల్లెలో ః** దేవప్రవక్త హజ్రత్ ఇబ్రహీం, ఆయన కుమారుడు హజ్రత్ ఇస్మాయిల్‌ల త్యాగాలను స్మరిస్తూ ముస్లిం సోదరులు ఈద్ ఉల్ అజ్హా (బక్రీదు) పండుగను భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. సోమవారం ముస్లింలు కొత్త వస్త్రాలు ధరించి, స్థానిక అడ్డరోడ్డులోని మక్కా మసీదు నుండి బయలుదేరి సకల లోకాలకు ప్రభువైన అల్లాహ్ నామస్మరణతో ఈద్గా ప్రాంతానికి చేరుకున్నారు. అనంతరం పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా సమాజంలో అందరు ఒకటే అనే భావన కలిగి ఉండాలని ఇస్లామిక్ ధార్మికవేత్త మౌలానా షఫి ప్రసంగించారు. అంతా ఒకటే అనే భావన, ప్రేమాభిమానాలు, సమైక్యత, సామరస్యాలు నెలకొల్పడంలో పండుగ ప్రముఖ పాత్ర పోషిస్తుందన్నారు. మనిషి జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలని, ఆర్థికస్థోమత కలిగిన ప్రతి ఒక్కరూ పేదలకు దానధర్మాలు చేయాలని సూచించారు. అలాగే అల్లాహ్ ఆజ్ఞ, మహమ్మద్ ప్రవక్త చూపిన సన్మార్గంలో ప్రతి ఒక్కరు నడవాలని కోరారు. ఈద్ నమాజ్ అనంతరం ముస్లిం సోదరులు ఒకరికొకరు ఆలింగనం చేసుకుని ఈద్ శుభాకాంక్షలు తెలిపారు.



# తులసిరెడ్డిని కలిసిన ఆళ్లగడ్డ కాంగ్రెస్ అభ్యర్థి

**వేంపల్లె, జూన్ 17, ప్రభాతవార్త ః**



ఆళ్లగడ్డ అసెంబ్లీకి ఈ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన బరుగుడ్ల హుసేన్‌బాషా సోమవారం వేంపల్లెలో కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ ఎన్.తులసిరెడ్డిని కలిశారు. ఇటీవల జరిగిన ఎన్నికల తీరుతెన్నుల గురించి, రాబోయే రోజుల్లో పార్టీ పటిష్టతకు తీసుకోవాల్సిన చర్యల గురించి చర్చించుకున్నారు. రాజకీయాలలో గెలుపు, ఓటములు సహజమని, పెద్దపెద్దనాయకులు కూడా ఓడిపోయిన సందర్భాలు ఉన్నాయని, నిరుత్సాహ పడకుండా ఉత్సాహంతో ముందుకు పోవాలని తులసిరెడ్డి ఉద్బోధించారు. తులసిరెడ్డిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమర్‌నాథ్‌రెడ్డి, సాదిక్, హుసేన్, నజీర్, చాంద్, మాబుబాషా పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీకి కార్యకర్తల వినతుల వెల్లువ

**పులివెందుల, జూన్ 17, ప్రభాతవార్త ః**



పులివెందులలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో సోమవారం ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డికి పులివెందులలోని ప్రజలు, కార్యకర్తలు వారి వారి సమస్యల గురించి వినతిపత్రాలు సమర్పించారు. సోమవారం ఉదయం ఆర్అండ్‌బీ అతిథి గృహంలో ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పట్టణంలోని విద్యుత్‌శాఖ అధికారులతో పాటు ఉపాధ్యాయులు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది, వైద్యులు, రెవెన్యూ, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, తదితరులు ఆయనను కలిసి శుభాకాంక్షలు తెఇలపారు. రైతులు విద్యుత్‌శాఖకు సంబంధించిన సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకురాగా ఆయన అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. కార్యకర్తలు విన్నవించిన సమస్యలను వెంటనే అధికారులతో మాట్లాడి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రామగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజా సమస్యలను ఎక్కడికక్కడ, ఎప్పటికప్పుడు వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీవో శ్రీలక్ష్మి, ఎక్సైజ్ శాఖ సీఐ, ట్రాన్స్‌కో ఏడీ, మున్సిపల్, రెవెన్యూ, ఆర్డీవో, కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

# ముస్లింల సేవకు అంకిత మవుతాం : ముక్కా వరలక్ష్మి

**రైల్వేకోడూరు,జూన్ 17,ప్రభాతవార్త:**



రైల్వేకోడూరు నియోజకవర్గంలోని ముస్లింలు తమపై చూపిస్తున్న అభిమానం మరువరాదని రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ కింగ్ మేకర్ ముక్కా రూపానందరెడ్డి సతీమణి అన్నారు. సోమవారం రైల్వేకోడూరు పట్టణంలోని టిడిపి సీనియర్ నాయకులు బాబా సాహెబ్ ఆహ్వానం మేరకు ముక్కా వరలక్ష్మి బక్రీద్ పండగను పురస్కరించుకొని ముస్లింలకు అభినందనలను తెలియయజేశారు. అదే విధంగా మైసూరు వారి పల్లె పంచాయతీ పరిధిలో ఉన్న ఈద్గా స్థలాన్ని మైసూరు వారిపల్లె గ్రామస్థులనూ ఇటు కోడూరు ముస్లింలతోనూ గత రాత్రి టిడిపి ఇన్చార్జి ముక్క రూపానందరెడ్డి ఇరువర్గాలతో చర్చించి పూర్తిస్థాయిలో ఇరువర్గాలు ఏకం చేసినట్లు ఆమే తెలిపారు. అదే విధంగా రానున్న రోజుల్లో ముస్లింలకు ఈద్గా మైదానాన్ని తప్పక ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. గత ఎన్నికలలో రైల్వేకోడూరు నియోజకవర్గ ఎన్నికలలో ముస్లింలు ఐకమత్యంతో పని చేశారని ఆమె అన్నారు. వారికి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటామని ముక్కా వరలక్ష్మి తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు ఇముల్లా, రహీం, హబీబ్, అక్బర్ మహబూబ్బాషా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**రైల్వేకోడూరు,జూన్ 17,తర్వాత వార్త:**



రైల్వేకోడూరు పట్టణంలో ముస్లింలు బక్రీద్ పండగ వేడుకలను ఘనంగా నిర్వహించారు. టోల్గేట్ వద్ద ఉన్న కబరస్తాన్ నున్న ఆద్గాలో వందలాది మంది ముస్లింలు ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మత గురువు అల్లా సూచనలను మెండుగా ఉండే విధంగా ప్రత్యేక ప్రార్థనలు ఆలపించినట్లు వారు తెలిపారు.కాగా ట్రాఫిక్ కు ఎటువంటి అంతరాయం కలగ లేకుండా సిఐ బాబు,ఎస్సై డాక్టర్ నాయక్‌లు గట్టి బందోబస్తును నిర్వహించారు.అనంతరం ముస్లింలు ఒకరికొకరు అలింగన కార్యక్రమాన్ని నిర్వహించారు.

# జాతీయ లోక్ అదాలత్ ద్వారా కేసులు పరిష్కరించుకోండి

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె జూనియర్ సివిల్ జడ్జీ కోర్టు పరిధిలోని పరిష్కారం కాని కేసులను కక్షిదారులు ఈనెల 29న జరిగే జాతీయ లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని తంబళ్లపల్లె మండల న్యాయ సేవాధికార సంస్థ ఛైర్మన్ మెజిస్రేట్ ఉమర్ ఫరూక్ సూచించారు. కోర్టు పరిధిలోని కక్షిదారులు సుదీర్ఘకాలం పెండింగ్‌లో ఉన్న కేసులను ఇరు వర్గాలతో మాట్లాడి సామరస్యంగా పరిష్కారానికి తమ న్యాయవాదులతో చర్చించి పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ చక్కటి అవకాశాన్ని పరిష్కారం కాని కేసులతో కోర్టులు చుట్టూ తిరుగుతున్న కక్షిదారులు సద్వినియోగం చేసుకొని కేసులు పరిష్కరించుకోవాలని ఓ ప్రకటనలో ఆయన తెలిపారు.

# పుత్తా నరసింహారెడ్డికి బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన ముస్లిం సోదరులు





**కమలాపురం, జూన్ 17, ప్రభాతవార్త:**

కడప ఎపార్లమెంటు టీడీపీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బాషా పిలుపు మేరకు సోమవారం బక్రీద్ సందర్భంగా టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు పుత్తా నరసింహారెడ్డి విందుకు హాజరయ్యారు. కుమ్మరివీధిలో ఉన్న ముస్లిం సోదరులు పుత్తాకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిఎపారు. అనంతరం పుత్తా మాట్లాడుతూ స్వార్థం, అసూయ, రాగద్వేషాలు లేని త్యాగనిరతిని వ్యాపింపజేయడమే బక్రీద్ పండగ ముఖ్య ఉద్దేశమన్నారు. ముస్లిం సోదరులందరికీ ఆయన బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా బక్రీద్ వేడుకలు

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో సోమవారం ముస్లిం సోదరులు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె పాత మసీదు, సిద్దారెడ్డిగారిపల్లె మసీదుకు చెందిన ముస్లిం సోదరులు మసీదు నుంచి దైవ స్తోత్రాలు పాటిస్తూ ఊరేగింపుగా క్రాస్ రోడ్డులోని ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం మత ప్రభుధకులు బక్రీద్ పండగ విశేషాలను వివరించారు. త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండగని సమాజ హితం కోరి ప్రతి మానవుడు నిస్వార్థ సేవలో సేవలు అందించాలనే సందేశం బక్రీద్ పండగ అందిస్తుందన్నారు. అనంతరం ముస్లిం సోదరులు పరస్పరం పండగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో పండగ సందర్భంగా పేదలకు దాన ధర్మాలు చేశారు.



# సీఎం చిత్రపటానికి పాలాభిషేకం



**కలికిరి, జూన్ 17, ప్రభాతవార్త:**

కలికిరి మండల కేంద్రంలో సోమవారం కలికిరి మూగ, చెవిటి యూనియన్ అధ్యక్షులు జయచంద్ర ఆధ్వర్యంలో సీఎం నారా చంద్రబాబునాయుడు అదే విధంగా పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి చిత్రపటాలకు చెవిటి, మూగ సంఘం యూనియన్ నాయకులు పాలాభిషేకం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పింఛను రూ.3వేలు నుంచి రూ.6వేల వరకు పెంచి తన మాట నిలబెట్టుకున్నందుకు సోమవారం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి వికలాంగులు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో చెవిటి, మూగ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఏపీజేయూ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నూతన కార్యవర్గ ఎన్నిక

**పులివెందుల, జూన్ 17, ప్రభాతవార్త ః**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జర్నలిస్టు యూనియన్ నూతన కార్యవర్గం సోమవారం ఏకగ్రీవంగా ఎన్నికైంది. విజయవాడలోని చాంబర్‌హాల్‌లో ఎన్నికల అధికారి సీనియర్ లీగల్ అడ్వైజరు నాగభూషణరావు నేతృత్వంలో రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, అలాగే ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌తో పాటు సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారధితో సహా మంత్రి మండలి సభ్యులు అందరికీ అభినందనలు తెలిపారు. అనంతరం ఏపీజేయూ రాష్ట్ర నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏపీజేయూ రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా మండలి బుద్ధప్రసాద్, అలాగే రాష్ట్ర అధ్యక్షులుగా జూలేవాసుదేవనాయుడు, తదితరులును ఎన్నుకున్నారు. ఈ కార్యవర్గంలో కడప జిల్లా నుండి అల్లం రంగనాయకులు కార్యదర్శిగా ఎన్నికయ్యారు. రాష్ట్రంలో జర్నలిస్టుల సంక్షేమానికి, అభివృద్ధికి తమ యూనియన్ కృషి చేస్తుందని అన్నారు.

# ఉపాధ్యాయ యూనియన్‌కు విరాళం



**పులివెందుల రూరల్, జూన్ 17, ప్రభాతవార్త ః**

పులివెందుల పట్టణంలో ఉన్న ఎస్టీయూ ఉపాధ్యాయ యూనియన్‌కు వైఎస్ వెంకటరెడ్డి విరాళాన్ని అందించారు. తులసిప్రతాప్ ఫంక్షన్ హాల్‌లో ఉపాధ్యాయ ఎస్టీయూ యూనియన్ సభ్యులకు వైఎస్ వెంకటరెడ్డి రూ.20వేలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో మంచి, చెడులను విద్యార్థి దశ నుండే వివరించే ఉపాధ్యాయులకు విరాళాన్ని ఇవ్వడం ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దాదాపీర్, కృష్ణ, దుష్యంత్‌నాథ్‌రెడ్డి, కైలాస్‌నాథ్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# లారీకి విద్యుత్ తీగల తగిలి ఒకరు మృతి లారీ దగ్దం

**రైల్వేకోడూరు,జూన్ 17,తర్వాత వార్త:**

రైల్వేకోడూరు మండలంలోని అనంతరాజుపేట వద్ద సోమవారం మధ్యాహ్నం ఒక బొప్పాయి లారికి విద్యుత్ మెయిన్ వైర్లు తగలడంతో ఒకరు అక్కడికక్కడే మృతి చెందగా,మరో ఇద్దరు కూలీలు పరిస్థితి విషమంగా ఉండడంతో తిరుపతికి మంచి వైద్యం కోసం తరలించినట్లు స్థానికులు తెలిపారు.ముఖ్యంగా లారీ డ్రైవర్ నిర్లక్ష్యంతోనే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు.ఇందులో లారీ బొప్పాయి కాయలు లోడింగ్ చేస్తూ కొంచెం తక్కువగా ఉండడంతో లోడింగ్ కోసం మరో తోట వద్దకు వెళ్లే సందర్భంలో లారికి మెయిన్ లైన్ వైర్లు తగలడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి లారీ దగ్గం కావడం దాదాపు 5 మందికి పైగా గాయాలైనట్లు తెలిపారు.

కలికిరిలో ఘనంగా బక్రీద్ పండగ

కలికిరి, జూన్ 17, ప్రభాతవార్త:

కలికిరిలో ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ పండగను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రమైన కలికిరి, మహల్, గుండ్లూరు, మేడికుర్తి, సన్యాసివారిపల్లి, సొరకాయలపేట, గడి పంచాయతీలలో ముస్లిం మైనార్టీ సోదరులు బక్రీద్ పండగసందర్భంగా ఉదయం స్నానాలు ఆచరించి మసీదులకు వెళ్లి ప్రార్థనలు చేశారు. అనంతరం పేద ప్రజలకు దాన ధర్మాలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం మత పెద్దలు మాట్లాడుతూ త్యాగాలకు ప్రతీక బక్రీద్ పండగను పేర్కొన్నారు. బక్రీద్ పండగ సందర్భంగా మసీదుల వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కలికిరి సీఐ మోహన్ తనసిబ్బందితో బందోబస్తు నిర్వహించారు. మండలంలో బక్రీద్ పండగ ప్రశాంత వాతావరణంలో జరిగింది.

# భారీ వర్షంలో మల్లయ్య కొండ భక్తులతో కిటకిట..

**తంబళ్లపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండల కేంద్రం సవమీపంలోని మల్లయ్య కొండలో సోమవారం ఓ వైపు భారీ వర్షం కురుస్తున్నా వందలాదిగా భక్తులు స్వామి వారి దర్శనానికి తరలిరావడంతో కొండ కిటకిటలాడింది. ఆలయంలో మహా శివునికి అర్చకులు ఈశ్వరప్ప, మల్లికార్జునలు ప్రత్యేక పుష్పాలంకరణ, అర్చనలు, అభిషేకాలు, దూప దీప నైవేద్యాలు, ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. కొండ కింద గల ఆలయాల్లో పూజలతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణాన్ని భక్తులు ఆస్వాదించారు.



## పీలేరు గ్రామ పంచాయతి వేలపు నోటిఫికేషన్

రె.క నెం. 03/2024 తేది: 15-06-2024

**బహిరంగ వేలము ప్రకటన**

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయడం ఏమనగా పీలేరు గ్రామ పంచాయతికి చెందిన 1) దినసరి కూరగాయల మార్కెట్టు 2) ప్రైవేటు బస్టాండు 3) జంతు వధశాల 2024-25 సంవత్సరమునకు అనగా 19-06-2024 నుండి 31-03-2025 వరకు రుసుము వసూలు చేసుకొనుటకు హక్కును తేది: 19-06-2024న బుధవారము ఉదయం 11.00 గంటలకు పీలేరు గ్రామ పంచాయతి కార్యాలయము ఆవరణములో పంచాయతి కార్యదర్శి వారిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము వేయబడును. వేలము నందు పాల్గొనదలచిన వారు ఈ క్రింది తెలిపిన వివరముల మేరకు ధరావత్తు మరియు సాల్వెన్సీ హాజరు పరచి వేలము నందు పాల్గొనవలెను.

| వ. సంఖ్య | వనరుల వివరములు | చెల్లించవలసిన డిపాజిట్టు | సాల్వెన్సీ ధృవ పత్రము | సాల్వెన్సీ లేనివారు చెల్లించవలసిన డిపాజిట్టు |
|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 |
| 1 | దినసరి మార్కెటు | 3,00,000-00 | 1,00,000-00 | 2,00,000-00 |
| 2 | ప్రైవేటు బస్టాండు | 5,00,000-00 | 1,00,000-00 | 2,00,000-00 |
| 3 | జంతు వధశాల, మాంసపు అంగళ్లు | 2,50,000-00 | 50,000-00 | 1,00,000-00 |

**షరతులు :**

1. వేలము నందు పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయతికి ఎలాంటి బాకీలు ఉండరాదు.
2. వేలము ధరావత్తు చెల్లించని వారు వేలములో పాల్గొనుటకు అనర్హులు.
3. 2023-24 సంవత్సరమునకు వేలపు నోటిఫికేషన్ ప్రకారము పాటించవలసిన సూచనల మేరకు హెచ్చుపాటగా నిలిచిన గుత్తదారుడు, హెచ్చు పాట పూర్తి మొత్తమును (07) ఏడు రోజుల లోపల చెల్లించవలయును. అట్లు చెల్లించని యెడల చెల్లించిన ధరావత్తు మొత్తము గ్రామ పంచాయతీకి దండుగ క్రింద జమ చేసుకొని రెండవసారి పాటదారునికి అదే నిబంధనలతో ఖాయపరచబడును లేక మరు వేలము వేయబడును.
4. సాల్వెన్సీ ధృవపత్రము లేని వారు చెల్లించవలసిన డిపాజిట్టుకు రెట్టింపు ధరావత్తును చెల్లించి వేలము నందు పాల్గొనవచ్చును.
5. వేలము పంచాయతి కార్యదర్శి గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని నిర్వహించబడును.
6. వేలము రద్దు పరచుటకు గాని లేక వాయిదా వేయుటకు గాని వేలము వేయు అధికారికి పూర్తి అధికారము కలదు.
7. మిగతా వివరములు కార్యాలయపు పనివేళల యందు తెలుసుకొనవచ్చును.

**గమనిక:** 1. వారపు సంత మినహా అన్ని వేలములు వేయడం జరుగును.

2. డిపాజిట్టును పంచాయతి సెక్రటరి, గ్రామ పంచాయతి పీలేరు వారి పేరున డి.డి. ద్వారా మాత్రమే స్వీకరించబడును, నగదు మరియు బ్యాంకర్ చెక్ స్వీకరింపబడవు.

3. వేలపు పాట మొత్తము పై 2% స్టాంపుడ్యూటీ తప్పనిసరిగా చెల్లించవలయును.

**శ్రీ. యస్.ఎ.గఫూర్**
పంచాయతి కార్యదర్శి (పూ.అ.భా)
గ్రామ పంచాయతి, పీలేరు

**శ్రీమతి షేక్. జీనత్ షఫి**
సర్పంచ్,
గ్రామ పంచాయతి, పీలేరు

# త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ





**లక్కిరెడ్డిపల్లె, జూన్ 17, ప్రభాతవార్త:**

త్యాగాలకు దానాలకు ప్రతీక బక్రీద్ పండుగను మండల వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రం లక్కిరెడ్డిపల్లె తో పాటు రెడ్డివారిపల్లె, చింతకుటంపల్లె, పందిళ్ళపల్లె, దిన్నేపాడు, దూదేకుల పల్లె పలు గ్రామాల్లో ముస్లిం సోదరులు సోమవారం ఉదయం తమ గ్రామ సమీపంలోని ఈద్గాల వద్ద మసీదులకు వెళ్లి నమాజ్ చదువుకొని బక్రీద్ ప్రార్థనలను ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ సందర్భంగా లక్కిరెడ్డిపల్లె లోని ఈద్గా వద్ద వందలాది మంది ముస్లింలు సాముహిక ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మత గురువులు ప్రభుత్వ ఖ్వాజి ముక్తార్ మాట్లాడుతూ సమాజ హితం కోసం హజరత్ ఇబ్రహీం మరియు ఇస్లాం ప్రవక్తల త్యాగనిరతికి ప్రతీక బక్రీద్ పండుగ అని తెలిపారు. సమస్త మానవళి కోసం దైవ ప్రవక్త చేసిన త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఈదుల్ అదా పండుగకు ప్రతి మనిషి తమకు ఉన్నంతలో దానధర్మాలు చేయాలని ఉన్నారు. ముస్లిం సోదరులు పేదలకు ఖుర్బాని దానం చేయటం ద్వారా నిరుపేద ముస్లింలు కూడా పండుగను సంతోషంగా జరుపుకోవాలనే ఆకాంక్ష స్ఫూర్తిదాయకం అన్నారు.

అనంతరం ఈద్గా వద్ద ఒకరికి ఒకరు బక్రీద్ పండుగ శుభాకాంక్షలు తెలుపుకొని తమ తల్లిదండ్రుల, సెద్దల ఆశీస్సులను తీసుకిని బక్రీద్ పండుగను ఘనంగా జరుపుకున్నారు.

# ప్రవక్త ఇబ్రహీం త్యాగం ఆదర్శనీయం

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**

ప్రవక్త హజరత్ ఇబ్రహీం త్యాగం ఆదర్శనీయమని మతగురువు హాఫీజ్ జలాలుద్దీన్ సాహెబ్ తెలిపారు. సోమవారం బక్రీద్ పండగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకొన్నారు. స్థానిక బెంగుళూరు రోడ్డులోని ఈద్గాలో వేలాదిమంది ముస్లిం సోదరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మతగురువు దార్మికోనోపాన్యాసం చేశారు. దైవజ్ఞను తన ఏకైక కుమారుడైన హజరత్ ఇస్మాయిల్ దైవమార్గంలో త్యాగంచేయుటకు సిద్దపడ్డారని తెలియజేశారు. ప్రవక్త హాజరత్ ఇబ్రహీం త్యాగఫలమే బక్రీద్ పర్మాత్మమని తెలిపారు. ఆయన సూచించిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలన్నారు. ఇస్లాం సూచించిన మార్గంలో నడవాలని, పేదలకు ధానదర్మాలు చేయాలని చెప్పారు. ఆ విధంగా పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలని కోరారు. అనంతరం రెండు రకాత్‌ల ప్రత్యేక బక్రీద్ నమాజును ఆచరించి విశ్వమానవాళి సంక్షేమం కోసం దువా చేశారు. ప్రార్థనలో పాల్గొని ఒకరినొకరు అలింగనం చేసుకొని ఈద్ శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రార్థనల్లో పాల్గొన్న ముస్లిం సోదరులకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషా శుభాకాంక్షలు తెలుపుతూ సందేశాన్ని పంపారు. ప్రభుత్వ సర్ఖాజి హాఫీజ్





ఇక్బాల్‌సాహెబ్, మైనార్టీ నాయకులు ఎస్.ఎ.మస్తాన్, ఫర్జానారఫి, ఖాజా, ఇస్మాయిల్, సలీం, పఠాన్‌ఖాదర్‌ఖాన్, దాదు, లతీఫ్, లేత్ మస్తాన్, ఖాదర్‌బాషా, అక్రం, వైకాపా నియోజకవర్గ ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్, మున్సిపల్ వైస్ ఛైర్మెన్ జింకా చలపతి, జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి జంగాల శివరామ్ తదితరులు పాల్గొని బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

# ముగిసిన పోలేరమ్మ తిరుణాల మహోత్సవం





**అట్లూరు, జూన్ 17 ,ప్రభాతవార్త:**

మంబడలంలోని రెడ్డిపల్లె గ్రామ సమీపాన వెలసిన పోతురాజు సహిత పోలేరమ్మ తిరుణాల మహోత్సవాన్ని ఆలయ నిర్వాహకులు వైభవంగా నిర్వహించారు. మూడు రోజుల పాటు కొనిసాగి ఉత్సవాలు ముగిశాయి. ఆలయాన్ని ప్రత్యేక పూలతో అలంకరించడంతో చూపరులను ఆకట్టుకున్నాయి. ప్రత్యేక అలంకరణలతో ఉన్న అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద ఎత్తున భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుంచి తరలివచ్చారు. అదే విధంగా బద్వేల్ నియోజకవర్గం శాసనసభ్యులు డాక్టర్ సుధ ఆలయ కమిటీ ఆహ్వానం మేరకు పోలేరమ్మను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ పశు పోషణకు ప్రోత్సహానికి ఇచ్చే విధంగా బండలాగుడు పోటీలను నిర్వహించారు. విజేతలుగా నిలిచిన ఎద్దుల వృషభ రాజుల, యజమానులనకు నగదు బహుమతులు అందజేసినారు. మొదటి బహుమతి రమేష్ గార్లదిన్నె అనంతపురం జిల్లా వాసులకు, 80 వేల రూపాయలు ముర్రికృష్ణ యాదవ్, రెండవ బహుమతి మార్తల చంద్ర ఓబుల్ రెడ్డి చౌటపల్లి గ్రామస్తులకు, 60 వేల రూపాయలు సంద్రా శ్రీనివాస్ యాదవ్, కొండ్రెడ్డి లక్ష్మిరెడ్డి, మూడవ బహుమతి మార్చ చంద్ర ఓబుల్ రెడ్డి చౌటపల్లి గ్రామస్తులకు, 40 వేల రైపాయలు డబ్బు గుడ్ల, రమణ యాదవ్, డబ్బు గుడ్ల వెంకటేశ్వర్లు యాదవ్, నాలుగో బహుమతి కె రామాంజనేయులు గార్లదిన్నె అనంతపురం జిల్లా వాసులకు 20000 రూపాయలు పోతిరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, ఐదో బహుమతి తోట తిరునాగ్రెడ్డి మేడి మేకల పల్లి అనంతపురం జిల్లా వాసులకు, 10000 రూపాయలు, మల్లు లక్ష్మినారాయణ రెడ్డి ఆరో బహుమతి మహీధర్ రెడ్డి రంగోరి పల్లి, కడప జిల్లా వాసులకు ఐదు వేల రూపాయలు, ఆలయ ధర్మకర్త చేతుల మీదుగా వృషభ రాశి యజమానులకు నగదును పంపిణీ చేశారు. మిగిలిన వృషభ రాజు ఎడ్ల యజమానులకు ఐదు వేల రూపాయలు చొప్పున పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు మాజీ మండల అధ్యక్షుడు బాలముని రెడ్డి, మాజీ జెడ్పిటీసి అందూరి రామకృష్ణారెడ్డి, మండల కన్వీనర్ ప్రభాకర్ రెడ్డి, కొండ్రెడ్డి. లక్ష్మిరెడ్డి, కొండ్రెడ్డి పెంచల్ రెడ్డి, సంద్ర శ్రీనివాస్ యాదవ్, బుర్రికృష్ణ యాదవ్, డబ్బు గుడ్ల రమణయ్య యాదవ్, నాగం లక్ష్మి నర్సా రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### కోవర్టులు నీతి వాక్యాలు చెప్పడం

# దెయ్యాలు వేదాలు వల్లించినట్లుంది

**బద్వేలు , జూన్ 17 (ప్రభాతవార్త) :**



తెలుగుదేశం పార్టీలోనే ఉంటూ పార్టీకి నష్టం చేకూర్చే విధంగా కోవర్టులు గా పనిచేసిన వారు ప్రస్తుతం నీతి వాక్యాలు వల్లెవేస్తున్నారని ఇది వారికి సమంజసం కాదని పోరుమామిళ్ల టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో వైసీపీతో లాలూచి పడి రాజకీయాలు చేయడం వారికి సరికాదన్నారు. అలాగే గ్రాడ్యుయేట్ ఎన్నికలలో కనీసం ఓటు కూడా వేయని వెంకటరెడ్డి చెన్నకేశంపల్లెలో టీడీపీ, బీజేపీలకు మెజార్టీ కనిపించడం లేదా అని ప్రశ్నించారు. నీ తండ్రి శివారెడ్డి లాగా నీటి రాజకీయాలు చేయకుండా తప్పుదోవలో వెళుతూ నీ తండ్రికి సైతం చెడ్డపేరు తేవడం సమంజసం కాదన్నారు. టీడీపీకి వారు పనిచేయలేదు కాబట్టి ఆ నలుగురిని మాత్రమే మిగతా నాయకులు, కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారని ఇది గుర్తుంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టీడీపీకి పనిచేయకపోగా మంత్రులు, ముఖ్యమంత్రిని కలసి బొకేలను వారికి ఇవ్వడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో కాశినాయన మండల టీడీపీ ఉపాధ్యక్షులు గురివిరెడ్డి, బసిరెడ్డి రవికుమార్‌రెడ్డి, నరసాపురం సర్పంచ్ చిన్న ఖాజా వల్లి, మండల తెలుగు యువత అద్యక్షులు పంగా రవీంద్రారెడ్డి, లక్కిరెడ్డి శ్రీనివాసులరెడ్డి తదితర టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## ఫైనాన్స్ సొమ్ముతో ఉడాయించిన వ్యక్తి అరెస్టు

**మదనపల్లెక్రైం, జూన్ 17 ప్రభాతవార్త :**



ఫైనాన్స్ సొమ్ముతో ఉడాయించిన వ్యక్తిని అరెస్టు చేసినట్లు మదనపల్లె తాలూకా సిఐ శేఖర్ తెలిపారు. పట్టణంలోని దేవతానగర్‌లోని ఓ రిజిస్టర్ ఫైనాన్స్ కంపెనలో అసిస్టెంట్ మేనేజర్‌గా పనిచేస్తున్న తమిళనాడు రాష్ట్రం కరూరు జిల్లా చిన్నముక్కనబాడికిచెందిన రామచంద్ర(30) మేనేజర్ కార్తీక్ సెలువలో వెళ్ళడం గుర్తించి ఫైనాన్స్ రూ.7లక్షలు ఖాజేసినట్లు తెలిపారు. మేనేజర్ కార్తిక్ ఫిర్యాదుతో చీటింగ్ కేసు నమోదు చేశామన్నారను. దర్యాప్తు అనంతరం నిందితున్ని సోమవారం బసినికొండ వద్ద అరెస్టు చేసినట్లు సిఐ తెలిపారు.

## ప్రభుత్వ స్థలాల కబ్జాలపై నిరసనలు

**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**

రూరల్ మండలం కోళ్ళబైలు గ్రామ పరిధిలో భూకబ్జాలు అరికట్టాలని స్థానికులు నిరసన వ్యక్తం చేశారు. సోమవారం కోళ్ళబైలు గ్రామంలోని ప్రభుత్వ స్థలమని హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసినా ఆ స్థలాన్ని కబ్జాదారులు కబ్జాచేసి యదేచ్ఛగా నిర్మాణాలు చేపడుతుండడంపై నిరసనలు తెలిపారు. పంచాయితీ పరిధిలోని సర్వేనెంబర్ 612, 529లో ప్రభుత్వ స్థలంగా గుర్తించి రెవెన్యూ అధికారులు హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేశారన్నారు. నకిలీ పట్టాలు సృష్టించి రాత్రుల్లో నిర్మాణాలు చేపడుతున్నారని వారు తెలిపారు.



# వాలంటీర్లను ప్రభుత్వం ఆదుకోవాలి




**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**

బలవంతంగా రాజీనామాలు చేయించిన వాలంటీర్లను ప్రభుత్వం ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఏఐటియుసి కార్యాలయంలో పట్టణ నాయకుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మద్యంషాపుల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. గత వైసిపి ప్రభుత్వంను నమ్ముకొని ఐదేళ్ళ పాటు రూ.5వేలతో సేవలు అందించిన వాలంటీర్లకు టిడిపి ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించాలన్నారు. మళ్లీ వాలంటీర్లను విధుల్లోకి చేర్చుకొని న్యాయంచేయాలన్నారు. మద్యం పాలసీ ద్వారా మద్యం షాపులు ఎత్తివేసి పాత విదానంలో కొనసాగిస్తారని ప్రచారం జరుగుతోందని ఇదే జరిగితే ప్రస్తుతం మద్యంషాపుల్లో పనిచేస్తున్న అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సురేష్‌కుమార్, ముభారక్, నాయకులు దేవా, తిరుమల, మురళి తదితరులు పాల్గొన్నారు.

# అలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు



**పులివెందుల టౌన్, జూన్ 17, ప్రభాతవార్త ః**

పులివెందులలోని డాక్టర్ వైఎస్ఆర్ ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్, శిల్పారామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉలిమెళ్ల లేక్ ఫ్రంట్‌లో కడపకు చెందిన కిషోర్ అకాడమీ చిన్నారుల బృందం, శిల్పారామంలో మదనపల్లెకు చెందిన సూర్య అకాడమీ చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు చేసిన ఈ నృత్య ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నృత్య శిక్షకులు కిషోర్, సూర్య, పరిపాలనాధికారి సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

### శ్రీరామగిరి బాబా జీవ సమాధి టెంపుల్‌ను

# సందర్శించిన బీజేపీ నేత కందుల మురళీ



**కడప కార్పొరేషన్, జూన్ 17, ప్రభాతవార్త:**

కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ దగ్గర జీవ సమాధి అయినా శ్రీ రామ గిరి బాబా జీవ సమాధి టెంపుల్‌ను బీజేపీ రాష్ట్ర నాయకులు కందుల మురళీమోహన్‌రెడ్డి సందర్శించారు. అభిషేకం నిర్వహించారు. అక్కడ పూజలు చేశారు. ఈ సందర్భంగా కందుల మురళీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ కమిటీ సభ్యుల విజ్ఞప్తి మేరకు శ్రీ రామగిరి బాబా జీవ సమాధిని సందర్శించినట్లు చెప్పారు. కార్యక్రమంలో బీజేపీ నాయకులు లక్ష్మీ నారాయణరెడ్డి, రామకృష్ణారెడ్డి, ఇన్‌ఛార్జి సిందే భాస్కర్, కేశవ, ఆలయ సెక్రటరీ ఓబులేసు, అమర్‌నాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధతలతో బక్రీద్

**నిమ్మనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**

మండలంలోని ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను సోమవారం వైభవంగా జరుపుకొన్నారు. ముస్లింలు అందరూకలసి స్థానిక ఈద్గా వద్దకు వెళ్లి ప్రార్థనలు చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలుపుకొన్నారు. ప్రజలందరికి అల్లా ఆశీస్సులు ఉండాలని ఆకాక్షించారు. బక్రీదు సందర్భంగా ఎస్ఐ పోలీస్ సిబ్బంది బందోబస్తు నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మతపెద్దలు బక్రీద్ పర్వదినాన్ని పురష్కరించుకొని ప్రత్యేక ప్రార్థనలుచేసి ఒకరినొకరు అలింగనం చేసుకొన్నారు.

# మంత్రి సత్యప్రసాద్‌ను కలిసిన పూర్వ విద్యార్థులు



**మదనపల్లె, జూన్ 17 ప్రభాతవార్త :**

రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి సత్యకుమార్ యాదవ్‌ను మదనపల్లె జిఎంఆర్ పాల్‌టెక్నికల్ కళాశాల పూర్వ విద్యార్థులు కలసి సన్మానించారు. సోమవారం మంత్రి తిరుమలకు విచ్చేసిన సందర్భంగా పూర్వ విద్యార్థులు తిరుమలకు వెళ్లి ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు రవికుమార్, అమల్‌కుమార్, శివ తదితరులు మాట్లాడుతూ పాల్‌టెక్నికల్ పూర్వ విద్యార్థి రాష్ట్ర రాజకీయాల్లో రాణించి మంత్రి పదవి చేపట్టడం అభినందనీయమన్నారు. రాష్ట్రాభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తారని తెలిపారు. అంతేకాకుండా ఆరోగ్యశాఖకు సంబంధించి నిరుపేదలకు ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందేందుకు మంత్రి చొరవ చూపుతారన్నారు. త్వరలోనే మంత్రి మదనపల్లెకు విచ్చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# మత సామరస్యానికి ప్రతీక బక్రీద్



**బ్రహ్మంగారిమఠం , జూన్ 17 (ప్రభాతవార్త) :**

స్వార్థం, అసూయ, రాగద్వేషాలు, మత సామరస్యానికి ప్రతీక బక్రీద్ పండుగ ముఖ్య ఉద్దేశమని అన్ని గుణాలకన్నా దాన గుణమే ఉత్తమమని ముస్లిం ఆరాధ్యగ్రంథం ఖురాన్ ప్రకారం సమాజంలో పేరుకుపోతున్న రుగ్మతల నుంచి మానవాళిని జాగృత పరుస్తూ సన్మార్గంలో నడిపించేందుకు అల్లాహ్ ప్రవక్తలో ఒకరైన హజరత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా జరుపుకునే పండుగ బక్రీద్ అన్నారు. మండలంలో ఉన్న సోమిరెడ్డిపల్లె, పూండ్ల చెండుపల్లె, రాజుపేట, పలు గ్రామాలలో ముస్లిం సోదరులు ఈద్గాకు వెళ్లి అల్లాహ్‌కు ప్రార్థనలు చేయడం జరిగింది. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా అల్లాను స్మరించుకుంటూ ఒకరినొకరు కౌగిలించుకుని ఈద్‌ముబారక్ అని ధనికులు, చిన్నా, పెద్ద అనే తారతమ్యం లేకుండా శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ పండుగ ప్రతి ఒక్కరి జీవితాలలో సంతోషాలను నింపుతాయని మతపెద్ద ఇమాంసాబ్ అన్నారు.